# Visit of External Affairs Minister to Kingdom of Bahrain (November 24-25, 2020)

November 25, 2020

# కింగ్డమ్ ఆఫ్ బహ్రెయిన్‌కు విదేశీ వ్యవహారాల మంత్రి పర్యటన (నవంబర్ 24-25, 2020)

నవంబర్ 25, 2020

కింగ్డమ్ ఆఫ్ బహ్రెయిన్‌లో రెండు రోజుల అధికారిక పర్యటనను విదేశీ వ్యవహారాల మంత్రి (ఈఏఎం) డా. ఎస్. జైశంకర్ నేడు ముగించారు. ఈ పర్యటన సందర్భంగా, హిజ్ రాయల్ హైనెస్ (హెచ్‌ఆర్‌హెచ్) ప్రిన్స్ సల్మాన్ బిన్ హమాద్ అల్ ఖలీఫా; బహ్రెయిన్ క్రౌన్ ప్రిన్స్, డిప్యూటీ సుప్రీం కమాండర్ మరియు ప్రధాన మంత్రి హిజ్ హైనెస్ (హెచ్‌హెచ్) షేక్ అలీ బిన్ ఖలీఫా అల్ ఖలీఫా; కింగ్డమ్ ఆఫ్ బహ్రెయిన్ డిప్యూటీ ప్రధాన మంత్రిని కలుసుకున్నారు. తన సహచర బహ్రెయిన్ విదేశాంగ మంత్రి గౌరవనీయ డా. అబ్దుల్ లతీఫ్ బిన్ రషీద్ అల్ జయానీతో ఆయన చర్చలు జరిపారు.

అక్కడి నాయకత్వంతో భేటీల సందర్భంగా, కింగ్డమ్ ఆఫ్ బహ్రెయిన్ మాజీ ప్రధాన మంత్రి హెచ్‌ఆర్‌హెచ్ ప్రిన్స్ ఖలీఫా బిన్ సల్మాన్ అల్ ఖలీఫా అస్తమయం పట్ల భారత్ ప్రభుత్వం, ప్రజల తరఫున ఆయన వ్యక్తిగతంగా హృదయపూర్వక సంతాపాన్ని తెలిపారు. భారత్-బహ్రెయిన్‌ల మధ్య సంబంధాలను బలోపేతం చేయడం అలాగే బహ్రెయిన్‌లోని భారతీయ పౌరుల సంక్షేమం కోసం ఆయన చేపట్టిన చర్యలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేసుకున్నారు.

బహ్రెయిన్‌లో నివసిస్తున్న 3 లక్షల మందికి పైగా భారతీయ పౌరులను అక్కున చేర్చుకున్నందుకు అలాగే కోవిడ్-19 మహమ్మారి సందర్భంగా వారి సంరక్షణ పట్ల అసాధారణ శ్రద్ధ చూపుతున్నందుకు గాను బహ్రెయిన్ నాయకత్వానికి ఈఏఎం ధన్యవాదాలు తెలియజేశారు. బహ్రెయిన్ దేశ అభివృద్ధికి అక్కడి భారతీయ పౌరులు అందిస్తున్న చేదోడును అలాగే కోవిడ్ మహమ్మారి సమయంలో ఔషధాలు, వైద్య పరికరాలు మరియు వైద్య నిపుణులను పంపడం ద్వారా భారత్ చేసిన సహాయాన్ని బహ్రెయిన్ నాయకత్వం కొనియాడింది. కోవిడ్ సంబంధిత సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని

ఇరు పక్షాలు పునరుద్ఘాటించాయి. ఇరు దేశాల మధ్య ఎయిర్ బబుల్ ఒప్పందాన్ని కార్యాచరణలోకి తీసుకురావడం పట్ల కూడా వారు సంతృప్తిని వ్యక్తం చేశారు.

బహ్రెయిన్ విదేశాంగ మంత్రితో డా. ఎస్ జైశంకర్ ప్రతినిధుల స్థాయి చర్చలు జరిపారు. మొత్తం ద్వైపాక్షిక అంశాలన్నింటినీ, అదేవిధంగా కోవిడ్ తదనంతర సవాళ్లను ఎదుర్కోవడంలో సహకారం మరియు సమన్వయం సహా పరస్పర ప్రయోజనం కలిగిన ప్రాంతీయ, ప్రపంచ అంశాలను ఇరు మంత్రులు చర్చించారు. రక్షణ మరియు మారిటైమ్ భద్రత, అంతరిక్ష సాంకేతికత, వాణిజ్యం మరియు పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు, ఐటీ, ఫిన్‌టెక్, ఆరోగ్యం, హైడ్రోకార్బన్ మరియు పునరుత్పాదక ఇంధన రంగాలతో సహా భారత్-బహ్రెయిన్‌ల మధ్య నెలకొన్న చారిత్రాత్మక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి వారు అంగీకరించారు. రానున్న కొన్ని నెలల్లో జరగనున్న 3వ భారత్-బహ్రెయిన్ అత్యున్నత జాయింట్ కమిషన్ సమావేశం కోసం భారత్‌ను సందర్శించాల్సిందిగా బహ్రెయిన్ విదేశాంగ మంత్రి (ఎఫ్ఎం)ని ఈఏఎం మరోసారి ఆహ్వానించారు.

ఈ పర్యటన సందర్భంగా, బ్రహెయిన్‌లోని భారతీయ సమాజానికి చెందిన నాయకులతో కూడా ఈఏఎం వర్చువల్ పద్ధతి ద్వారా ముచ్చటించారు. మనామాలో ఉన్న 200 ఏళ్ల నాటి పురాతన శ్రీనాథ్‌జీ (శ్రీ కృష్ణ) దేవాలయాన్ని ఆయన సందర్శించారు. భారత్-బహ్రెయిన్‌ల మధ్య స్నేహబంధానికి ఈ దేవాలయం అలాగే దాని పరిసరాల చుట్టూ ఉన్న లిటిల్ ఇండియా నిదర్శనంగా నిలుస్తోంది. నేషనల్ మ్యూజియం ఆఫ్ బహ్రెయిన్‌ను కూడా ఆయన సందర్శించారు.

**మనామా**
**నవంబర్ 25, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.